8/3/56

Reg No. H 45 Estd 1925
GOLKONDA PATRIKA
HYDERABAD. Dn.

సంపుటి 9 : సంచిక 69
వేబీలు 4 : వెల 0-1-0
హైద్రాబాద్ : గురువారం
8-3-1956

తెలంగాణా జాతీయ దిన పత్రిక

గోలకొండ పత్రిక

100 532 సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ:

వేలం వెంటనే కబ్జా

డబీర్ పురా సిమెంటురోడు ప్రక్కన అన్ని సౌకర్యములు గలిగిన 17-6-202 నెంబరు గల బంగళా 1956 మార్చి 11 వ తేది ఆదివారముపగలు 3-0గం॥లకు వేలం వేయబడును దీనికి కిరాయ 80 రూ. వచ్చుచున్నవి.

మేజస్టిక్ గవర్నమెంటు పబ్లిక్ ఆక్షనర్స్
హైద్రాబాద్.

S. S.

లీనీకరణలో ప్రాంతీయ మండలాన్ని చట్టబద్ధం చేయాలి

తెలంగాణ నాయకులకిచ్చిన హామీల అమలుకు తగుచర్యల

గైకొనాలని కేంద్రానికి ఆచార్యరంగా విజ్ఞప్తి

నూతనరాష్ట్రాభ్యున్నతికి ఆంధ్ర, తెలంగాణ ప్రజలు సమష్టికృషి జరుపగలరని ఆశాభావం



హైద్రాబాద్, మార్చి 7

ప్రముఖ ఆంధ్రనాయకుడు ఆచార్య ఎన్. జి. రంగా, ఎం. పి. నేడొక ప్రకటన చేస్తూ ఆంధ్ర, తెలంగాణ లీనీకరణ సందర్భంలో ఏర్పాటు చేయబడుతున్న ప్రాంతీయ మండలాన్ని చట్టబద్ధంచేసి. యితర వివరాలను రాజ్యాంగరీత్యా ఆకృతిని రూపొందించవలసిందని, తమకు తెలంగాణ నాయకులకు మధ్య జరిగిన ఒడంబడికను అమలు జరపడానికి గాను గవర్నరుకు తగు ఉత్తర్వులు యివ్వాల్సిందిగానుకేంద్ర నాయకులకు విజ్ఞప్తి చేశారు.

పత్రికాప్రకటనం హైద్రాబాద్‌లోనున్న ఆచార్య రంగా సత్వర విశాలాంధ్ర నిర్మాణాన్ని అభ్యర్థిస్తూ ఆంధ్ర, తెలంగాణ ప్రజలు నూతనరాష్ట్రాన్ని భారత మకుటంలో అనమానమైన రత్నంగా రూపొందించడానికి కృషి [illegible] ఆశాభావాన్ని తెలిపారు.

అధిష్ఠానవర్గ నిర్ణయాన్ని పాటించాలంటూ ఆమోదించిన శ్రీరంగారెడ్డి [illegible] తరతర తెలంగాణ వాదులను [illegible] శ్రీ రంగా ప్రకటనలో యింకా యిలా [illegible]

శ్రీచర్చల అనంతరం తెలం[illegible] అధిష్ఠానవర్గ నిర్ణ[illegible] అంతా ఆమోదించవలసిన [illegible] నచ్చచెప్పిన విధానం ప్రశంసార్హమైనది. దేశ శ్రేయస్సు, ముఖ్యంగా తెలుగు ప్రజల సౌభాగ్యాభివృద్ధి కేంద్రం గైకొన్న ఈనిర్ణయాలిని ఆమోదించిన హైద్రాబాద్, నిజాంబాద్, వరంగల్ పౌరులు ముఖ్యంగా అభినందనీయులు. ఇటీవల రోజులలో ముఖ్యముగా ప్రధాని ప్రకటనానంతరం ఉభయ నగరాలలోని వివిధ వర్గాల ప్రజలు హర్తాళ్ళు మున్నగునవి జరుపకుండా కేంద్ర నిర్ణయాన్ని శిరసావహించేటట్లు చేయడానికి అస్వస్థతగావుండి కూడ ప్రముఖ నాయకుడు శ్రీరంగారెడ్డిగారు చేసిన కృషి అనుపమాన మైనది.

"ఆంధ్ర ప్రజలు కూడ తెలంగాణ అభివృద్ధికి దేశ నాయకులు విధించే రక్షణలను ఆమోదించడానికి సంసిద్ధతను చూపిరి. తెలంగాణ ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న ఆంధ్ర నాయకులు కూడ అభినందనీయులే.

"కేంద్ర నాయకులు తమకు తెలంగాణ నాయకులకు మధ్య కుదిరిన ఒడంబడిక అమలు జరగేటట్లు చూడడానికై ప్రాంతీయ మండలాన్ని చట్టబద్ధం చేసి గవర్నర్ [illegible] వారికి తగు సహాయమైన [illegible] నివ్వగలరనివిశ్వసిస్తున్నాను.

"తెలంగాణ ప్రజలు తమ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం విఫలమయిందని భావించ నవసరం లేదు. అది స్త్రీ, పురుషుల్ని విద్యార్థుల్ని యువకులను తెలంగాణలోని మారుమూలలోనున్నా మేల్కొలిపి రాజకీయ చైతన్యాన్ని కలిగించింది. వారు తమ సాంఘిక, ఆర్థిక వనరులు, సహజసంపదల అభివృద్ధికి బాధ్యతల్ని గుర్తించారు. తెలంగాణ విద్యార్థులు, యువకులు రాజకీయ స్థాయిలో అభివృద్ధికి రావడమే గాక జాతీయ నాయకుల నిర్ణయాలను ఆమోదించడంతో తమ ఉద్యమ ఉద్రిక్తతలను అధిగమించడానికి తోడ్పడింది. తెలంగాణ ప్రజలంతా సర్వతోముఖాభివృద్ధిని పొంది ఆంధ్ర ప్రజలకు [illegible] సర్వ సంపన్నం చేయడానికి కృషి చేస్తారని ఆశిస్తున్నాను".

తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ప్రకటన

భారత కమ్యూనిస్టుపార్టీ తెలంగాణ సెక్రటేరియట్ ఒక ప్రకటనలో విశాలాంధ్ర నిర్మాణం ప్రధాని నెహ్రూ నిజామాబాద్‌లో చేసిన ప్రకటనకు హర్షం తెలిబుచ్చింది. ఈ ప్రకటనను హర్షిస్తూ శ్రీ రంగారెడ్డి గారు చేసిన ప్రకటనను అభినందిస్తూ ఇది ఎవరికీ విజయమూ, ఓటమి కాదని పేర్కొన్నది. గత కొద్ది మాసాలలో యేమిజరిగినా దానిని పిన్నరించి దేశాభ్యున్నతికి ఐక్యంగా కృషిచేయాలని అందరికీ విజ్ఞప్తి చేయబడింది.

శ్రీ ఎర్రం సత్యనారాయణ ప్రకటన

హైద్రాబాద్ బట్టల వర్తకుల సంఘాధ్యక్షుడు శ్రీ ఎర్రం సత్యనారాయణ విశాలరాష్ట్రం వ్యాపారులకు చాలా లాభదాయకమని పేర్కొంటూ కేంద్రాన్ని అభినందించారు- దారిద్ర్యం, అజ్ఞానాన్ని నిర్మూలించడంలో తెలంగాణ ప్రజలు ఆంధ్రులోని తమ సోదరులతో భుజం కలిపి కృషిచేయగలరని ఆశాభావాన్ని ప్రకటించారు.

దావర్ హుసేన్ వివరణ

దావర్ హుసేన్ (ఎం-ఎల్-ఎ, నిజామాబాద్) ఒక ప్రకటనలో కేంద్రనిర్ణయాన్ని ఆమోదించి వివిధ దేశ నిర్మాణ కార్యకలాపాలలో పాల్గొనవలసిందిగా తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

తెలంగాణవాదులైన నిజామాబాదు ప్రజలు ప్రధాని అక్కడిబహిరంగసభలో విశాలాంధ్రకు అనుకూలంగా ప్రకటించినా హర్షధ్వానాలు చేశారని ఒక్కరు కూడా వ్యతిరేకించలేదని పేర్కొన్నారు. నిజామాబాద్ ప్రజలు సహా తెలంగాణా ప్రజలంతా వ్యవహరించి దేశాభ్యున్నతికి కృషిచేయాలని ఆయనన్నారు.

శ్రీ కె. వెంకటాచలం ప్రకటన

రాష్ట్ర లాయర్ల సంఘాధ్యక్షుడు శ్రీ కె. వెంకటాచలం విశాలాంధ్ర కనుకూలంగా ప్రధాని నెహ్రూ ప్రకటనకు హర్షం ప్రకటించారు.

హైద్రాబాద్ ఈనాంలరద్దు (సవరణ) బిల్లు

చట్టంలోని కొన్ని అంశాలు మాత్రమే రద్దు చేయబడునని ముఖ్యమంత్రి వివరణ

హైద్రాబాద్, మార్చి 7

రాష్ట్ర శాసనసభ నేడు హైద్రాబాద్ ఈనాంలరద్దు (సవరణ) బిల్లు 1956 మొదటి రీడింగ్‌ను పూర్తి చేసి హైద్రాబాద్ కమతాల చీలికలనిరోధం మరియు సమీకరణబిల్లు 1955 చర్చను ప్రారంభించినది. ఈ రెండు బిల్లులనూ ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావు గారు ప్రతిపాదించారు. వీటిపై మిగిలిన చర్చ రేపు తిరిగి ప్రారంభమవుతుంది.

హైద్రాబాద్ ఈనాంల రద్దు (సవరణ) బిల్లు యిటీవల రాష్ట్రపతి జారీ చేసిన హైద్రాబాద్ ఈనాంల రద్దు (సవరణ) ఆర్డినెన్సు స్థానాన్ని ఆక్రమిస్తుంది. ఈ బిల్లు ఆక్రమణపాక్కులు, ప్రీమియం నష్టపరిహారం చెల్లింపులకు సంబంధించిన చట్టంలోని కొన్ని అంశాలను రద్దు చేయగోరుతున్నది.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. డి. దేశ్‌పాండే, శ్రీ కె. వెంకట్రామారావు, ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి, గోపాలరావు, కట్టా శంకర్‌రెడ్డి, ఎ. నరహరిరెడ్డి, వి. డి. దేశ్‌ముఖ్, (పి-డి-ఎఫ్) ఉద్ధవరావు పాటిల్, రాంరెడ్డి (యు-పి-ఐ) ఆనందప్ప (స్వతంత్ర) ఈబిల్లును తీవ్రంగా విమర్శిస్తూ ఈనాంలరద్దు చట్ట అమలును బాయిదా వేయడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నమే ఈబిల్లు అని పేర్కొన్నారు. బిల్లును ఉపసంహరించుకోవాలని కోరారు.

బిల్లుప్రతిపాదకుడు ముఖ్యమంత్రి రామకృష్ణారావు గారు ప్రసంగిస్తూ ఆ చట్టంలోని కొన్ని ఘట్టాలుమాత్రమే రద్దుచేయబడినవి గాని మొత్తం చట్టం అంతా కాదన్నారు. కేంద్ర ప్రభుత్వంతో దీర్ఘ సంప్రతింపులు జరిపిన తరువాత ముందుగా ఆమోదాన్ని తెలుపవలసిందిగా కోరుతూ ముసాయిదా సవరణబిల్లు రాష్ట్రపతికి పంపించబడిందన్నారు. ఆ సవరణ బిల్లును ఈ సమావేశంలోనే శాసనసభలో ప్రతిపాదిస్తాననిఆయన సభకు హామీ యిచ్చారు.

ఇంతకుముందు విద్యా, స్థానిక స్వపరిపాలనామంత్రి శ్రీ గోపాలరావు ఎక్బోటే హైద్రాబాద్ పశువుల ఉల్లంఘన (సవరణ) బిల్లు 1956ను ప్రవేశపెట్టారు. ఈ బిల్లు కంటర గాడిదలు ఒక్కొక్కటి రు. 1-8-0 నుండి రు. 2కు, గాడిదలు, పందులకు 12 అణాల నుండి 1-8-0 కు రేట్లను హెచ్చిస్తున్నది.

వెనుకబడినవారికి సహాయం

హైద్రాబాద్, మార్చి 7

1955వ సంవత్సరంలో ప్రత్యేక [illegible] మూలనుసరించి హరిజనులకు [illegible] మిగిలిన భూమి [illegible] గు [illegible] పథకములు [illegible] చెసెర. కాలాకాలలో [illegible] హరిజనులు కలపటను వృద్ధి చేయుట కొరకు 27'0 ఎకరముల వికభూమిని ప్రత్యేకించిరి.

రెవెన్యూ తకావీకొరకై ప్రత్యేకింపబడిన రూ. 6,90,000లలోను రూ- 6,66,000/- దీర్ఘకాల, స్వల్పకాల అప్పులుగా ఇచ్చి చేసిరి. 1955- 56 సంవత్సరంలో కూడ రెవెన్యూశాఖ, వ్యవసాయ శాఖవారు అప్పులు ఇస్తారు- రాష్ట్రంలో 1955 ఆగస్టులోను, సెప్టెంబర్‌లోను పడిన వర్షములవల్ల ఖారిఫ్ పంటలన్నియు చెడిపోయినవి. ముఖ్యముగా, బిదర్, ఉస్మానాబాదు, గుల్బర్గా, మెదక్ జిల్లాలకు ఎక్కువగా నష్టపడినవి. ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వము తగుచర్యలు తీసుకొన్నది. పాడయిపోయిన ప్రదేశములలో తకావీ పన్నులను తెప్పుడిగా వసూలుచేయమని ఆయా జిల్లా కలెక్టర్లకు తెలియజేశారు.

గట్టుపని ప్రారంభించుమని వ్యవసాయశాఖ డైరెక్టరును కోరారు. వర్షపాతంవల్ల మాలిపోయిన హరిజన గృహనిర్మాణమునకు సాంఘిక సేవాశాఖవారు కొంతధనమును ఇచ్చారు-

భిక్షుకులకు ఆశ్రమ స్థాపన

హైద్రాబాదు కార్పొరేషన్ నిర్ణయం

హైద్రాబాద్, మార్చి 7

దృష్టిదోషంగల బీదవిద్యార్థులకు కళ్ళద్దాలను సరఫరా చేయడానికి హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ రు. 1,000ను మంజూరి చేసింది.

అనమర్థులైన బిచ్చగాండ్లకు ఒక ఆశ్రమాన్ని ఏర్పాటుచేసి వారికి కొన్ని విద్యలలో శిక్షణయివ్వడానికి ఒక ఆశ్రమాన్ని ఏర్పాటు చేయాలని కూడ కార్పొరేషన్ నిర్ణయించినది.



ఆదివారం ఉదయం ప్రధాననివాసి హిమాయత్‌సాగర్ శిక్షణ కేంద్రంలో శిక్షకులనుద్దేశించి ప్రసంగిస్తున్న దృశ్యం. ప్రక్కనున్న వారు అభివృద్ధి కమీషనర్ శ్రీ జహీర్ అహ్మద్ ఫొటో: "హనోగ్రాఫ్"

పరస్పరవిశ్వాసం, ప్రేమ, సుహృద్భావం పెంపొందాలి

వాటికిగాను సమాజంమార్పు చెందాలని ఆచార్య వినోబాభావే

హైద్రాబాద్, మార్చి 7

ఆచార్య వినోబాభావే సిరస్వాడలో ప్రార్థనా సమావేశంలో ప్రసంగిస్తూ పరస్పర విశ్వాసం [illegible] వాలను పెంపొందించడానికి మొత్తం సమాజం [illegible] కు [illegible] అన్నారు. గాలి, నీరు, సూర్యరశ్మికివలె భూమి [illegible] భగవంతుని [illegible] వ్యక్తికీహక్కు లేదనీ, ఆయనన్నారు. ప్రతిఒక్కరూ తమ అవసరాలకు [illegible] గా భగవంతుడిచ్చిన వీటిని స్వీకరించాలి.

తాను ప్రబోధిస్తున్న ఈ సిద్ధాంతాలు పాతకాలంలోనివని విదేశీయులు కొందరు చేసిన విమర్శలను ఆయన ఖండించారు. తనఉద్యమం పరిణామనదని, అందరికీ న్యాయంచేయడానికి ఉద్దేశించబడిందనీ ఆయన అన్నారు. మానవత్వంలోని ఉండతనం "దానం" చేయడం పైనే ఆధారపడిఉన్నదని ప్రజలకు నచ్చజెప్పవలసిందిగా ఆయన భూదాన కార్యకర్తలను కోరారు.

ఐక్యంగాఉండి తమగ్రామాలను ఈ భువిపై స్వర్గతుల్యం చేయవలసిందిగా వేలూర్, రఘుపతిపేటగ్రామస్థులను ఆచార్య వినోబాభావే ఉద్బోధించారు.

దేశాన్ని పాలించేది తామేనని గ్రామస్థులు గుర్తించాలని ఆయన కోరారు. తామంతా ఒకటే. కులమత విభేదాలు వ్యక్తులు సృష్టించుకున్నవిగాని భగవంతుడు కల్పించినవి కావని అన్నారు.

విద్యాశాఖ ఉపమంత్రి డా॥ కె. ఎల్. శ్రీమాలి రఘుపతిపేటలో వినోబాజీని కలిశారు.

పోలీసుఅధికారులకు శిక్ష

పూనా, మార్చి 7

బొంబాయి రాష్ట్రంలోని ఉత్తర సతారా జిల్లాకు చెందిన పోలీసు అసిస్టెంటు సూపరింటెండెంటులోసహా ముగ్గురు పోలీసు అధికారులకు ఇండియా పీనల్‌కోడ్ క్రింద చేసిన కేసులకు పూనా అడిషనల్ సెషన్సు జడ్జి వివిధరకాల కఠిన కారాగార వాస శిక్షను విధించారు.

సోవియట్ రష్యా వైఖరి మార్పు

ఐసెన్‌హోవర్ వ్యాఖ్య

వాషింగ్టన్, మార్చి 7

ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ నడిక్కడ విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ సోవియట్ యూనియన్ [illegible] నికి బుల్గానిన్ [illegible] సంసిద్ధత ప్రశ్నించగా అంతర్జాతీయ ఉద్రిక్తతను తగ్గించడానికి అమెరికా యేమైనా చేయగలదని ఆయనన్నారు.

"నాసవరి సోదరులేను" అని ప్రఖ్యాతిగాంచిన కేసు సందర్భంలో జడ్జి తీర్పు వెలువడుతూ ఇరువురు వ్యక్తుల్ని వారి వారివారికి తెలియకుండా దీర్ఘకాలం అనవసరంగా నిర్బంధించిన నేరాన్ని భాయవరిశాఖ- వారు ఇరువురూ సోదరులు. వారికి దోపిడి దొంగలతో సంబంధమున్నదని ఆరోపిస్తూ ఈ పోలీసు అధికారులు అలాచేశారని ఆరోపించబడింది.

వాషింగ్టన్ ప్రయాణానికి బుల్గానిన్ సంసిద్ధత

ఐసెన్‌హోవర్‌తో చర్చలకు ఏ సమయంలోనైనా వెళ్ళగలడట

మాస్కో, మార్చి 7

ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్‌తో చర్చలకు ఏ సమయంలోనైనా వాషింగ్టన్ వెళ్ళడానికి తాను సిద్ధంగా ఉన్నానని సోవియట్ ప్రధాని నికొలాయ్ బుల్గానిన్ యిక్కడ ప్రకటించారు.

ప్రస్తుతం ఇక్కడ పర్యటిస్తున్న డెన్మార్క్ ప్రధాని హన్సెన్ గౌరవార్థం జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న బుల్గానిన్ ఈ ప్రకటనచేస్తూండగా ఆప్రక్కనే నిలబడివున్న సోవియట్ విదేశాంగమంత్రి మాలటోవ్ అంగీకార సూచకంగా తల ఆడించారు.

అమెరికన్‌లుసోవియట్ పౌరుల ప్రవేశానికి యింకనూ వేలిముద్రల్ని కోరుతున్నందున తాను అక్కడికి వెళ్ళలేక పోతున్నానని బుల్గానిన్ వ్యక్తపరచారు అమెరికా పత్రికా విలేఖరులుఅడిగిన ప్రశ్నకు జవాబుగా ఆయనలా అన్నారు.

ఆ సమావేశంలో పాల్గొన్న అమెరికా రాయబారి చార్లస్ బోహెన్ తాను నిన్న మిడ్డిల్టన్ ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ వ్రాసిన లేఖను అందజేసినా బుల్గానిన్ ఏమీ వ్యాఖ్యానించలేదని అన్నారు.

పంజాబ్ సమస్యపై కేంద్ర-అకాలీ చర్చలు

ప్రాంతీయ మండలాలపై ఒడంబడిక కుదిరిన వైనం

న్యూఢిల్లీ, మార్చి 7

నేటి సాయంత్రం అకాలీ నాయకులు కాంగ్రెసు ఉన్నత అధికార సంఘానికి మధ్య జరిగిన 75 నిముషాల చర్చల అనంతరం పంజాబ్ సమస్య పరిష్కారం సుహృద్భావ వాతావరణంలో జరుగగలదనే ఆశాభావం కలుగుతున్నది.

రాష్ట్రాల పునర్నిర్మాణం విషయమై ఇక ఒక్క పంజాబ్ భవిష్యత్తు మాత్రమే తేలవలసి వుంది. తెలంగాణతోసహా మిగిలిన అన్ని సమస్యలపైనా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం గైకొన్నది.

ద్విభాషా పంజాబ్ రాష్ట్రానికి ఏర్పాటు చేయబడే ప్రాంతీయమండలాలపై నేడు చర్చలు జరిగినవని తెలుస్తున్నది. తిరిగి యిక ఈవిషయమై చర్చలు జరుగవట-

అకాలీల తరఫున మాస్టర్ తారాసింగ్, సర్దార్ గ్యానిసింగ్ రేరువాల, గియాని కర్తార్ సింగ్, సర్దార్ హుకుం సింగ్ చర్చలలో పాల్గొన్నారు.

ప్రభుత్వం తమ ప్రతిపాదనల్ని అకాలీల ముందుంచినదని హుకుం సింగ్ అన్నారు.

న్యూఢిల్లీ, మార్చి 7

1955 లో భారత దేశం జరిపిన విదేశ వాణిజ్యం విలువ 1954 లోని విదేశ వాణిజ్యం విలువకంటె 69 కోట్లరూపాయలు ఎక్కువ. దేశీయ ఉత్పత్తులు పెంపొందడం, భారీయంత్రాల అవసరం ఎక్కువవడం వల్ల, భారతదేశ విదేశీ వాణిజ్యం పెంపొందింది.

1955 లో భారత దేశపు ఎగుమతుల విలువ 604 కోట్ల రూపాయలు, 1954 లోని ఎగుమతుల విలువ 563 కోట్ల రూపాయలు. 1955 లో దిగుమతుల విలువ644 కోట్లరూపాయలు

7-[illegible]6 శనివారం సా॥ 6-30 గం॥

ఆర్. టి. ఆర్. సహాయార్థం

మెహదీజంగ్ స్టేడియంలో

(ముషీరాబాద్)

ప్రఖ్యాత సినీ సంగీత దర్శకుడు.

శ్రీ ఘంటసాల పాటకచేరి

టికెట్లు:- సోఫా రు. 5/-, కుర్చీరు. 3/-. 2/-, గ్యాలరీ రు. 1/-

నదీజలాల వినియోగం

ఆంధ్ర మైసూర్ లమధ్య సామరస్య సాధన

కర్నూలు, మార్చి 7

ఆంధ్రనుండి మైసూరుకు ప్రవహించే నదుల మీద వంతెనల నిర్మాణము గూర్చి ఉభయ ప్రభుత్వముల మధ్య గల ఒప్పందములను మైసూరు ప్రభుత్వం ఉల్లంఘించకుండ ఆంధ్ర ప్రభుత్వము తగు చర్యలు తీసికొంటుందని ఆంధ్రఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నిన్న ఆంధ్ర అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.

ఆంధ్ర ప్రభుత్వం అనుమతి లేక 1892 ఎగ్రిమెంటును ఉల్లంఘించి మైసూర్ ప్రభుత్వం కొన్ని నదుల లోని నీటిని తీసివేయుచున్నదనీ; మైసూరు ప్రభుత్వం సక్రమంగా వ్యవహరించేలా ఆంధ్ర ప్రభుత్వం కృషిచేయుచున్నదని వీరన్నారు.

హైద్రాబాదుకు రాక

కవిరాజ్ పండిట్, దుర్గాదత్త శర్మ వైద్య వాగస్తి, ప్రపంచప్రఖ్యాతనవరత్నకల్పకని పెట్టినవారు.

బెజవాడ, గుంటూరు, మద్రాసు బెంగుళూరు, మైసూర్, కోయంబుత్తూరు, సేలమ్, తిరుచునాపల్లి, తంజావూర్, మధుర, తిరునల్వేలి, త్రివేండ్రం, కొట్టాయమ్, ఎర్నాకులమ్, మరియు పాండుచేరి మీదుగా హైద్రాబాదు వచ్చెదరు.

హైద్రాబాద్ నందు ప్రతి నెల 10 వ తేది సా॥ 4-0 నుండి 7-30 వరకు. 11 వ తేది పూర్తి రోజు

కార్యాలయ చిరునామా: కింగ్‌కోఠీరోడ్డు, ఫోన్: 5591 ఉ॥ 7-30 నుండి మ॥ 12-30 మరియు సా॥ 4-30 గం॥ నుండి 7-30 గంటల వరకు వారిని కలిసి సలహా పొందవచ్చును. కార్యక్రమము తప్పకుండుటక్కు వీల్లు విమానములో నవరత్నకల్పకులు.

రవలు, రత్నములు, ముత్యములు, పగడము, పచ్చ, గోమేధికము, రత్నపు నీలిమ, పిరోజ్ బ్రేస్‌లెట్ లాకెట్ మొదలగు వాటికి వచ్చాగించవలసి యున్నది. రత్నపు నీలిమ, పిరోజ్ బ్రేస్‌లెట్ లాకెట్ మొదలగు వాటికి వచ్చాగించవలసి యున్నది.

నేడే చూడండి. నేడే చూడండి.

9 వ సంయుక్త వారం

రసవత్తరమైన గాథ, రమ్యమైన దృశ్యాలు, రంగురంగులలో రంజింపచేసే మహోజ్వల కళాఖండం.

డైరెక్షన్: T. R. సుందరం. B.A, B.Sc. (Leeds)

తారాగణం P. భానుమతి, M. G. రామచంద్రన్, వగైరా.

10-3-56 శనివారం శివరాత్రికి అర్ధరాత్రి 12-30 గం॥కు ప్రత్యేక ఆట కూడా ఏర్పాటు చేయబడును.

ప్యారడైజ్ సాగర్ మార్కండేయ

సికింద్రాబాద్. హయిద్రాబాద్. వరంగల్.

ఆటల సమయములు: 6-15, 9-30 గం॥

(Cima) పూర్ణా రిలీజ్.

నేడు సా॥ 2-30 గం॥

ప్రత్యేక మ్యాటినీ ఆట.

'పెద్ద మనుషులు'

(తెలుగు)

తా: గోరీనాథశాస్త్రి, లింగమూర్తి, రేలంగి, శ్రీరంజని,

మనోహర్ టాకీస్

(Trupix) సికింద్రాబాద్.

రేడియో

హైదరాబాద్

411.0 మీటర్లు (730 కి॥లోసై)

శుక్రవారం, మార్చి 9

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), 6-55 కార్యక్రమ వివరణ 7-00 తెలుగున వార్తలు 7-15 వి. వి. వరదరాజన్ 7-45 కన్నడమున వార్తలు 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ఎ. హెచ్. సూంజీకర్: ఖయాల్ లలిత్ (ఎక్ తాళ్) 8-45 సుశీలా వ్యాపారి: గీతే 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 ఫుజల్, గీత్ (భ). 12-50 మరాటీలో వార్తలు 1-00 మహిళా సమాజం నిర్వహణ: వి. ఎస్. రమాదేవి బాహ్య ప్రపంచము వార్తా సమీక్ష టి. శారద గీతావళి: డాలీ ప్రమీలా పిళ్ళై మీర్ప్రశ్నలకు జవాబులు ప్రసిద్ధ మతోత్సవములు: పుష్కరములు ప్రసంగము ఇల్లిందల సరస్వతీదేవి వంటకములు ఎమ్. బి. మోహన్ 1-45 నాదస్వరం (భ), 1-50 తెలుగున వార్తలు 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 గ్యానీ కృపాల్ సింగ్: భజన్ 5-45 దిలావర్ ఖాన్: తబ్లా 6-00 మరాటీలో కార్యక్రమము 6-30 జాతికొరాయ్ (భ), 6-40 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామసీమ గీతావళి: టి. సత్యనారాయణ 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామసీమ వ్యవసాయ, పశు, ఆరోగ్య విషయములపై శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7-45 కర్ణాటక సంగీతకచేరీ (మద్రాస్‌నుండి రిలే) 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 డాలీ ప్రమీలాపిళ్ళై: గీతావళి 9-45 దిలావర్ ఖాన్: తబ్లా 5 తాళ్ 1-00 ఎ. హెచ్. సూంజీకర్: ఖయాల్ శుద్ధ కల్యాణ్ (ఎక్ తాళ్, తీన్ తాళ్) [illegible] ప్రసార సమాప్తి.

భూక్రాంతి ఉద్యమం

శ్రీ కానా గారి పర్యటన

హైద్రాబాద్, మార్చి 7

తెలంగాణా ప్రముఖ నాస్తికులు, శ్రీ కానాగారు భూక్రాంతి ఉద్యమ ప్రచారానికి ఫిబ్రవరి 22, 23, 24 తేదీలలో నల్లగొండ జిల్లాలోని ఐటిపాముల, భైరబోనిబండ, చందంపల్లి, పాలేరుట్ల గ్రామాలు పర్యటించి బహిరంగసభలలో ఉపన్యసించారు. ప్రజలు అడిగిన అనేక సందేహాలకు సమాధానాలు ఇస్తూ బహిరంగ సభల ద్వారా భూక్రాంతి ఉద్యమ వాతావరణాన్ని గ్రామాలలో కలిపించడానికి ప్రయత్నం చేయబడింది. శ్రీ కానాగారి వెంట శ్రీ వెదిర రంగారెడ్డిగారు కూడా వున్నారు. శ్రీ కానాగారు. భూక్రాంతి ఉద్యమం గురించి చెబుతూ నేటి నాగరికత నాగరికతకాదని కష్టపడేవానిచేసే విజ్ఞానార్జన చేయుటే నాగరికత అని సహకార వ్యవసాయంయొక్క ఆవశ్యకతను గూర్చి చెబుతూ సహకార వ్యవసాయం ద్వారాతప్ప నవీనపద్ధతులలో వ్యవసాయంచేయటం ఎందుకు సాధ్యం కాదో వివరించారు. భూమిసమస్యలోతుపాతుల్ని దానివిరుగుడానికి విశ్లేషకమార్గమైన భూక్రాంతి ఉద్యమ లక్ష్యాన్ని గురించి మాట్లాడినంత సేపూ ప్రజలు చాలా ఆతురతతో విన్నారు.

26వ తేదీన నల్లగొండ నగరంలో ప్రభుత్వోద్యోగులు జేసిక్ శిక్షణ సెకండరీ విద్యాలయ విద్యార్థులు సమావేశం జరుపుకొని కానాగారిని ప్రసంగించవలసిందిగా కోరారు. శ్రీ నాగంగారు కానాగారిని పరిచయం చేస్తూ చాలా బాధ్యతగల వ్యక్తి అని [illegible] ఉద్యమిస్తుంది. ఈ [illegible] ప్రత్యక్ష పోరాటాలతో [illegible] ధంతో పనిచేసిన నాస్తి [illegible] డని వివరించి శ్రీ కానా గారిని మాట్లాడ [illegible] కోరారు. 'మేము ప్రశ్నిస్తాము, మీరు సమాధానాలివ్వండి' అని నాగంగారు కోరగా అందుకు శ్రీ కానా అంగీకరించారు. సమావేశంలో జరిగిన అనేక ప్రశ్నోత్తరాలలోనుండి కొన్ని ముఖ్యమైనవి ఇవి:

ప్రశ్న- ఈ ప్రకృతిలో మానవుడు ఒక భాగమేనా?

సమాధానం- ప్రకృతనగా మానవునితో కలసియున్న ఈ విశ్వమంతా.....

ప్రశ్న- ఈ ప్రకృతికి మూలం ఏమిటి?

సమా- ఈప్రకృతి ఎల్లప్పుడూ ఈ విధంగానే వున్నది. గతంలో జరిపిన భౌగోళిక పరిశోధనలను బట్టి నేడు జరుపుతున్న పరిశోధనలబట్టి మానవుని ఉనికి, నాగరికత ఎప్పటికప్పుడు జరుగుతున్న పరిశోధనల బట్టి కొన్నికోట్ల సంవత్సరాలనుండే ఉన్నట్లు ఋజువవుతున్నది. అనేక శాస్త్రాలలోలభిస్తున్న భోజిల్స్‌ను బట్టి కూడా మనమీ విషయాన్ని రుజువు చేసుకోవచ్చు.

ప్రశ్న - భూబానోద్యమాన్ని నాస్తిక దృక్పథంతో ఏవిధంగా ప్రజోద్యమంగా చేస్తున్నారు?

సమా- నాస్తిక దృక్పథంతో చూచినప్పుడు ఫలితం పొందే వ్యక్తి తనహక్కుని పొందుతాడు. త్యాగం చేసేవ్యక్తి ధర్మమని, తన క్షేమం సమాజక్షేమంతో ముడిపడి యున్నదని ఒకవేళ త్యాగం చేసే వ్యక్తి ధర్మాన్ని నిర్వహించకపోతే అహింసాయుత విధానంతో ఫలితంపొందే వ్యక్తి తనహక్కుని, ఆ సంపదను సమాన అవకాశంతో పంచుకుని ముందుకు సాగుతాడు.

ప్రశ్న- సమష్టి వ్యవసాయానికీ సహకార వ్యవసాయానికిగల తేడా ఏమిటి? దేన్ని మీరు లాభదాయకం అంటారు!

సమా- సహకార వ్యవసాయములో వ్యక్తి స్వేచ్ఛకు సహకార ఆలోచనకు అవకాశం ఉంటుంది. మానసిక నియంతృత్వానికి అవకాశం ఉండదు. అస్తిప్రభుత్వపరం కాక సంఘపరం అవుతుంది. అస్తిప్రభుగ్వపరం కాక సంఘపరంకావడమంటే ప్రజలలో కొందరికిబదులు ప్రజలందరికీ సమానావకాశాలు లభించడమన్న మాట.

ఇంకా అనేక అనుబంధ ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చిన తరువాత సమావేశం ముగిసింది.

అంబర్ చరఖాల ఉత్పత్తి

పైలట్ ప్రణాళిక అమలుకు రు. 17 లక్షల మంజూరి

న్యూఢిల్లీ, మార్చి 7

6,000 అంబర్ చరఖాలు ఉత్పత్తికి పైలట్ ప్రణాళిక అమోదానికై ప్రభుత్వం రు. 17,58,625 లను మంజూరి చేసిందని ఉత్పత్తి శాఖ ఉపమంత్రి శ్రీ నరేష్‌చంద్ర నేడు రాజ్యసభలోవెల్లడించారు. అంబర్ చరఖా ఉత్పత్తిశక్తి, చేనేత పరిశ్రమకు దాని నూలుతగియుండేవిధం, శిక్షణ వర్కు కేంద్రాల సంఖ్య మున్నగు అంశాలను పరిశీలించి విస్తృత నివేదికను తయారు చేయడమే ఆ ప్రణాళిక ఆశయమని ఆయనన్నారు.

ట్రాంబేలో ఆటమిక్ రియాక్టర్

నిర్మించబడుతున్నదని తెలివిడి

న్యూఢిల్లీ, మార్చి 7

కెనడా, బ్రిటన్ ప్రభుత్వాల సహాయంతో ట్రాంబేలో ఒక ఆటమిక్ రియాక్టర్‌ను భారతప్రభుత్వం నిర్మిస్తున్నదని ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి శ్రీమతిలక్ష్మీమీనన్ నేడు రాజ్యసభలో ఒకప్రశ్నకు జవాబిస్తూ తెలియజేసింది. ఈ అణుశక్తి యంత్రాగారానికి అవసరమైన వస్తువుల్ని బ్రిటన్ సరఫరాచేస్తుందనిఅన్నారు.

లోకసభ స్పీకర్ ఎన్నిక

న్యూఢిల్లీ, మార్చి 6

లోకసభ స్పీకర్ పదవికి ఎన్నికను మార్చి 8వ తేదీన నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వు జారీచేశారు.

ఇండోనీషియా పోలీస్ ప్రతినిధివర్గం

హైద్రాబాద్‌లో మూడు రోజుల మకాం

సికింద్రాబాద్, మార్చి 7

ఇండోనీషియా ప్రభుత్వ పోలీస్ ఉన్నతాధికారుల అయిదుగురు సభ్యుల ప్రతినిధివర్గం పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ సోకర్నో నాయకత్వమున ఇక్కడికి వచ్చి మూడురోజులుగడిపిన తర్వాత కొత్తఢిల్లీకి నిన్న ఉదయం విమానంలో బయల్దేరినది. బేగంపేట విమానాశ్రయంలో ఈ పోలీస్ అధికారులకు నగర పోలీస్ కమీషనర్ శ్రీ. రంగస్వామి అయ్యంగార్ తదితర రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులువీడ్కోలు చెప్పారు.

హైద్రాబాదులో ఇండోనీషియా పోలీస్ అధికారులు ఉన్నకాలంలో కొన్ని స్థానిక పోలీస్ స్టేషన్‌ల చూడటమేకాక ఇక్కడి పోలీస్ ఉన్నతాధికారులతో తమ దేశపు పోలీస్ సమస్యల గూర్చి చర్చించారు. బిదర్‌లోని పోలీస్‌శిక్షణ కేంద్రాన్నికూడా వీరు చూచారు.

ఎ॥ఎ॥-ఎస్-

నిరుద్యోగులైన పట్టభద్రులు

26,224 గురు ఉన్న వైనం

కొత్తఢిల్లీ, మార్చి 7

దేశమంతటాగల ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీలలో 1955 డిసెంబరుకు మొత్తం 21,157గురు విద్యావంతులైన నిరుద్యోగులు తమ పేర్లను రిజిష్టరు చేయించారు-అందు 189,933 గురు మెట్రిక్యులేట్లు 26,224 గురు గ్రాడ్యుయేట్లు ఉన్నారు-

పట్టభద్రులు 26,224 మందిలోనూ 628గురు ఇంజనీర్లు, 179గురు డాక్టర్లు ఉన్నారు.

వైశ్యహాస్టలుకు విరాళం

హైద్రాబాద్, మార్చి 7

చాంద్రాయణగుట్టప్రఖ్యాతవర్తకుడు శ్రీ రాచూరి రంగయ్య వైశ్య వసతిభవన నిర్మాణానికి చందాగా మూడు వేల రూపాయల నిచ్చారు. వైశ్యజాతియందు గౌరవముండి దయతో సహాయము చేసిన శ్రీ రంగయ్యకు, కార్యదర్శి శ్రీ కొత్తూరి నీతయ్యగుప్త కృతజ్ఞతలు తెలిపారు.

ఇండియాకు 'యునెస్కో' ప్రదర్శనం

న్యూయార్క్, మార్చి 7

ఐక్యరాజ్యసమితి విద్యా, శాస్త్రీయ, సాంస్కృతికసంస్థ నిర్వహించే ఐదవ సంచార శాస్త్రీయప్రదర్శనం పేరిస్‌లో మూడు వారాలున్న తరువాత ఆసియాలో మూడేండ్లు పర్యటిస్తుంది.

"శక్తి, దాని మార్పు" అనే ఈ ప్రదర్శనం న్యూఢిల్లీ, కొలంబో, సైగాన్, బాంకాక్, జకార్తా, హాంగ్‌కాంగ్, టోక్యోలలోఏర్పాటు చేయబడుతుంది.

ఇంతకు ముందు ఏర్పాటు చేయబడిన యునెస్కోసైన్సుప్రదర్శనల్ని 32 దేశాలలో 20 లక్షలమంది చూశారు.

నోటీసు

నేను శ్రీరాం వల్లు హేంరాజ్ గారి స్వంత ఇల్లు నెం. 15-2-656 గలది కొనుచున్నాను. నేనుకొనుటలో ఎవరికైన ఏమైన ఆక్షేపణ ఉన్నయెడల 4 దినములలో నాకు తెల్పగలరు. గడవుదాటిన బాజాబితా రిజిష్టరీ చేయించుకోబడును.

ఇట్లు

మంగ్నిరాం నీల్‌రాం

15-2-747, ఉస్మాన్‌గంజ్.

ప్రత్యేక మ్యాటినీ ఆటలు.

మార్చి 5 సోమవారము నుండి 8 వ తేది వరకు.

ప్రతి రోజు ఒకే ఆట సా॥ 2 30 గం॥

ఆర్. కె. ఫిలిమ్స్

'ప్రేమలేఖలు' తెలుగు

తా॥ నర్గిస్, రాజ్‌కపూర్, ప్రాణ్, విజయలక్ష్మి.

ప్రభాత్ కాచిగూడ, హైద్రాబాద్.

(Mohan)

నేటి రాత్రి

దక్షిణ భారతమున ప్రతివారు యీ చిత్రమును తప్పక తిలకించగలరు. అభినందనలుగు మా చరిత్రకు కలనలో ఒకమైలు రాయి.



నేటి రాత్రి

తారలు: వరలక్ష్మి, రంగారావు, గుమ్మడి, అమర్‌నాథ్, కుటుంబరావు, కోటేశ్వరరావు మాస్టర్ వర్మ, కుచలకుమారి, సీత, జేబీ, సుభద్ర.

దర్శకత్వము:- రజనీకాంత్.

సంగీతం; ఘంటసాల.

దీపక్ మహల్ రాజేశ్వర్ చౌదరి

హైద్రాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

10-3-56 తేదీన ప్రత్యేక మ్యాటినీ సా॥ 1-0 గం॥

Cima. ఫ్రమియా రిలీజ్.

నేటిరాత్రి 4 వ మహత్తర వారము నేటిరాత్రి

ఎ. వి. ఎం. వారి

'నాగులచవితి' తెలుగు

తారాగణం:- యస్. జానకి, యస్. జమున, రఘురామయ్య, పద్మనాభం, నాగభూషణం.

కమల్ మినర్వా లక్ష్మి

హైద్రాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

గమనిక:- శివరాత్రి రోజు రాత్రి 1-30 గం॥ ప్రత్యేక ఆట గలదు.

నేటిరాత్రి 4 వ సంయుక్త వారము. నేటిరాత్రి

నూతన రికార్డు పొందిన చిత్రము.

బి. ఆర్. ఫిలిమ్స్ వారి

"ఏక్-హి-రస్తా"

తారాగణం: అశోక్ కుమార్, మీనాకుమారి, జీవన్, రూప్‌కుమార్, సునిల్ దత్, రాధాకృష్ణన్,

దర్శకత్వము:- బి. ఆర్. భోప్రా.

సంగీతము:- హేమంత్ కుమార్.

డిలక్స్ అజంతా

హైద్రాబాద్. సికింద్రాబాద్.

Cima ఆల్ ఇండియా ఫిలిమ్ కార్పొరేషన్ లిమిటెడ్ రిలీజ్.

నేడు సా॥ 6-30 గం॥ గొప్ప విడుదల

పాటలు అద్భుతమైన నృత్యములతో నిండిన మహత్తర పౌరాణిక చిత్రము.

హేమలత పిక్చర్స్ "శివరాత్రి"

తా. నిరూపరాయ్, త్రిలోకకపూర్, మనోహర్ దేశాయ్, రాధాకృష్ణ, నిరంజన్ శర్మ మొదలగు

సంగీతము: చిత్రగుప్త. నిర్మాత & దర్శకుడు: జయంత్ దేశాయ్.

క్రిష్ణా టాకీస్ హైద్రాబాద్.

మార్చి 10 వ తేది శివరాత్రి సందర్భమున 5 ఆటలు సా॥ 3-30 6-30 9-30, 1-0 గం॥ మరియు 3-30 గం॥

శివరాత్రి రోజు అశోక్ హైద్రాబాద్ నందు రాత్రి 1-15 ఆట గలదు.

(Trupix.) ఫిలిమ్ షో రిలీజ్.

రేపే సా॥ 2-30 గం॥ మహత్తర విడుదల.

శ్రావ్యమైన సంగీతము, ఇంపైన పాటలు, సొంపైన నృత్యములతో నిండిన, మహత్తర పౌరాణిక చిత్రము, కైలాసమును కంపింపజేసి సూర్యుని ఆపివేసి తన పాతివ్రత్యమును, సాహసమునుచాటిని శ్రీ అద్భుతగాథ.



శ్రీ రాజరాజేశ్వరి ఫిలిమ్ కంపెనీ వారి

"నాగపంచమి"

(తెలుగు)

తా: అంజలి, ఎస్. వరలక్ష్మి, వి. నాగయ్య, కన్నాంబ, ఋష్యేంద్రమణి.

దర్శకత్వము: కె. బి. నాగభూషణం.

ఒకే పర్యాయము:

చిత్రా రహత్ మహల్

సికింద్రాబాద్. ముషీరాబాద్.

రాజరాజేశ్వరి వరంగల్.

గమనిక:- మహాశివరాత్రి సందర్భమున మార్చి 10 వ తేది శనివారము రాత్రి 1-0 గం॥ కు ప్రత్యేక ఆట గలదు.

(Trupix) ఫ్రమియా రిలీజ్

నాగకొండలలో కల్లోలాలు

121 గురు చనిపోయినట్లు వివరణ

కొత్తఢిల్లీ, మార్చి 7

గత ఆరు మాసాలలో నేఫా మరియు నాగా కొండలలో జరిగిన కలతలలో 121 గురు చనిపోయారనీ, 25 గురు గాయపడినారని నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి శ్రీమతి లక్ష్మీమీనన్ తెలియజేసింది.

నెహ్రూ ఢిల్లీ ప్రయాణం

సికింద్రాబాద్, మార్చి 7

రాష్ట్రంలో రెండు రోజుల తీరిక లేని కార్యక్రమానంతరం ప్రధాని నెహ్రూ నేటి ఉదయం బేగంపేట విమానాశ్రయంలో విమానం ఎక్కి న్యూఢిల్లీకి వెళ్ళిపోయారు. ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావు తదితర అధికార అనధికార ప్రముఖులు వీడ్కోలు యిచ్చారు.

సెంట్రల్ రైల్వే

ఉజ్జయిన్- ఆగర్ సెక్షనుమీద రాక పోకలకు బుకింగ్ నిర్బంధము

సెంట్రల్ రైల్వే ఉజ్జయిన్-ఆగర్ సెక్షనుమీద ఉజ్జయిన్ పట్టణపు ట్రయిన్ సర్వీసులలో వ్యాపారపు అధిక్యము తప్పించుటకుగాను 1956 ఏప్రియల్ 1 వ తేదీనుండి మరియు తరువాత నోటీసు వచ్చువరకు ఆపి వేయబడినట్లు ఇందుమూలముగా తెలుపబడినది. మోకారియా- ఆమ్ మరియు ఆగర్ స్టేషనుల మధ్య మాత్రము నడుపబడును.

ఇకముందు అనగా 1-4-1956 నుండి తదుపరి ప్రకటన తెలుపువరకు ఈ రైల్వేపై మకోరియా- ఆమ్ ఇబాజీనగర్, ఘటియా, గోస్లా, ఖచ్‌ల, పాత్, తరోడియా, మరియు ఆగర్ ఇతర స్టేషనుల మీద నడుచు సూడ్సు ట్రాఫిక్ వేగన్ లోడ్లు మామూలు ప్రకారము నడుపబడును.

పైన పేర్కొనబడిన 8 స్టేషనులమధ్య మరియు ఈ రైల్వేలోని ఏ ఇతర స్టేషనులపద్దగాని పార్సింగర్ బుకింగ్, పార్సిళ్ళు, మరియు లగేజీలు అంగీకరించబడవు. పై స్టేషనుల యందు మరియు ఉజ్జయిన్ స్టేషనులయందు పార్సింగర్ బుకింగ్ పార్సిళ్ళు లగేజీలు లేవు. తదుపరి నోటీసు వచ్చువరకు విదేశ రైల్వేల మీదను ఉజ్జయిన్ ఆగర్ సెక్షను మీద మరి ఇతర స్టేషనుల మీదను పార్సింగర్ బుకింగ్ పార్సిళ్ళు లగేజీలు అంగీకరించబడవు.

సెంట్రల్ రైల్వేమీద మకోరియా-ఆమ్ ఆగర్ సెక్షను మీద ఎస్టేషనుల మధ్య ఎస్టేషనులకు ప్రయాణము చేయుటకు ప్రయాణీకులు మకోరియా- ఆమ్- మరియు ఉజ్జయిన్ స్టేషనుల మధ్య వ్యాపారము జరుపువారు తమ స్వంత ఏర్పాట్లు చేసుకొనవలెను.

సికింద్రాబాద్
6-3-56



నిన్న ఉదయం హిమాయత్ సాగర్‌లోని జాకు అభివృద్ధి కేంద్రాన్ని సందర్శించిన ప్రధాని నెహ్రూను ఆ కేంద్ర ఉద్యోగులు, శిక్షణులతో యిందు చూడనగును ముఖ్యమంత్రి రామకృష్ణారావు గారుకూడ ఇందున్నారు. 'హనోగ్రాఫ్'

హనుమాన్ టేక్డీ మాధ్యమిక పాఠశాల

హైద్రాబాద్, మార్చి 7

హనుమాన్ టేక్డీ మాధ్యమిక పాఠశాల మిడిల్ స్కూల్, విద్యాశాఖ డైరెక్టరుగారు జాతీయోద్యమ కాలంలో నిర్మించారు చేసిరి. ఈ సందర్భములో సుమారు 500 రూ. డిపాజిట్ కట్టవలసి వచ్చును. సంవత్సరమైనను, బాయిదా చేసిన ఒక మహమ్మదీయుడు సుల్తాన్ బజార్ నాయకుడు యింత వరకు అడ్డు కట్టక, విశాలాంధ్ర వచ్చునుకదా యింక అవసరమేమి అనియో లేక నేను విద్యాశాఖవారిచే చెప్పి మాఫీ చేయింతునని తెలియజేయుచున్నారు. ఈ డిపాజిట్ కట్టకపోయిన మిడిల్ స్కూల్ రద్దు చేయబడునని యిచ్చటి తల్లిదండ్రులు భయపడుచున్నారు. ఈ స్కూలు అభివృద్ధికరముగ సమర్థులైన ప్రధానోపాధ్యాయులచే నిర్వహింపబడుచున్నది.

'ఆలంపల్లిలో దొంగతనములు'

హయిద్రాబాద్, మార్చి 7

హయిద్రాబాద్ ప్రభుత్వ సమాచారశాఖవారు ఇలా తెలుపుతున్నారు "1955 డిశంబరు 26 వ తేదీనాటి 'గోలకొండ' పత్రికలో 'లేఖావళి' అనే శీర్షికక్రింద విశాఖపట్టణం కాలూకాలోని ఆలంపల్లివాసి శ్రీ జనార్దనరావు దేశముఖు 'ఆలంపల్లిలో దొంగతనాలు'అను విషయమును గూర్చి వ్రాసిన ఒక లేఖ ప్రచురింపబడింది. ఈవిషయమై పోలీసువారు విచారణలు జరిపి ఏలాటి సంఘటనలు సంభవించకుండా ఏర్పాటు చేసినట్లు తెలియవచ్చింది. ఆలంపల్లి గ్రామంలో దొంగతనములు అసలు జరుగలేదనీ, అక్కడపరిస్థితి ప్రశాంతంగా ఉందనీ కూడా తెలియవచ్చింది

న్యాయశాస్త్రంలో హేగ్ ఎకాడమీ స్కాలర్ షిప్పులు

హయిద్రాబాద్, మార్చి 7

ఇంటర్నేషనల్ లా స్కాలర్ షిప్పులకొరకు ఇంటర్నేషనల్ లా హేగ్ ఎకాడమివారిచే దరఖాస్తులు కోరబడుతున్నవి.

ఈవిషయంలో ఇతర వివరాలను హయిద్రాబాద్ పైథాబాద్‌లోగల జాతీయ సెక్రటేరియట్ కార్యాలయములో ఉన్న [illegible] లా స్కాలర్ షిప్పులు మరియు స్టాటిస్టిక్స్ విభాగానికి చెందిన విద్యాశాఖ డిప్యూటీ కార్యదర్శివద్ద పొందవచ్చును.

దరఖాస్తులు 1956 ఏప్రిల్ 1 వ తేదీవరకు హేగ్‌లోగల ఎకాడమీ కీస్ ప్యాలెస్ సెక్రటేరియట్‌కు చేరవలెను.

సుహృత్శివరాత్రి ఉత్సవం

హైద్రాబాద్, మార్చి 7

శ్రీక్షేత్ర మాణికగిరిలో (యానగుంది) ప్రతి సంవత్సరం వాడుక ప్రకారం శ్రీమాణిక్యప్రభు దాస్ మహారాజా మాణికనగర్ (హనుమాన్ బాద్) గారి నేతృత్వంలోన మహాశివరాత్రి ఉత్సవము జరుగును. శ్రీ మన్మథశాలివాహనశక 1877 మన్మథ నామ సంవత్సరం మాఘ బ॥ 10 బుధవారం తా॥ 7-3-56 మొదలుకొని మాఘ బ॥ 14 ఆదివారం తా॥ 11-3-56 వరకు శ్రీయజుర్వేద సంహితా స్వాహాకారం మహాయజ్ఞము జరుగును. మరియు శ్రీమాణిక్యేశ్వరుని జాతరవుత్సవము భజనకీర్తన ఉపన్యాస మహాభిషేకము జరుగును.

శ్రీవేంకటేశ్వరనాట్యకళాసమితి

హైదరాబాదు, మార్చి 7

ది. 3-3-1956 శనివారం రాత్రి 9 గం॥కు నారాయణగూడా వై.యం.సి.ఎ. హాలులో శ్రీ వెంకటేశ్వర నాట్యకళా సమితి వార్షికోత్సవము జరిగినది. హైదరాబాదు ప్రభుత్వ ఆర్థికశాఖ సహాయ కార్యదర్శి శ్రీ పి. ముద్దుకృష్ణ బి.ఎ. ఎస్.ఎ. ఎస్. గారు అధ్యక్షతవహించిరి. శ్రీ బి. నరసింహారావుగారు స్వాగతవచనములు పలికిరి. సమితితరఫున నివేదిక సమర్పింపబడినది. సభాధ్యక్షులు శ్రీ ముద్దుకృష్ణగారు సమితి కృషిని ప్రశంసిస్తూ భారతదేశములో విదేశ ప్రభుత్వ సమయములో లలిత కళలకు తగినప్రోత్సాహములభింపలేదనియు, స్వతంత్ర భారతములో కళలకు తగిన ప్రోత్సాహము లభించుచున్నదనియు పలికిరి. సమితి అభివృద్ధిని కోరుతూ తమ ఆశీస్సుల నందచేసిరి.

శ్రీ విశ్వప్రసాద్ గారు రచించిన 'జయ జయ జయోస్తు' అను నాటికలో రాసూర్చంపబడినది. తులు శ్రీ హరిభోధ శ్రీరామచంద్రమూర్తి గారు 'ఎంకి పాటలు' మధురముగా గానము చేశారు. శ్రీ గోపాలరావ్ భట్ గారి శిష్యులు శ్రీ దయానంద్ గారు జానపదనృత్య ప్రదర్శన గావించిరి. తరువాత శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహము గారు రచించిన 'బధిరచతుష్టయము' అను హాస్య ప్రహసనము రసవత్తరముగా ప్రదర్శింపబడినది- శ్రీ యస్. సాంబశివరావుగారు 'దవడ విలాపం' అను మిశ్రిత గేయ సంపుటి గానము చేసి ప్రేక్షకులను నవ్వులలో ముంచెత్తిరి.

శ్రీ సాంబశివరావు గారికి ఒక రజతపతకము బహూకరింపబడినది.

ఖమ్మంమెట్టు, మార్చి 7

ఈ పైపాఠశాలలో దక్షిణ భారత హిందీ ప్రచారసభ యొక్క 19వ ఆగస్టులో నిర్వహింపబడు పరీక్షలకు బోధనాతరగతులు రోజు ఉ॥ 7 గం॥ నుండి 9-30 గం॥ వరకు నడుపబడుచున్నవి. ఈ తరగతులలో హిందీబోధన ఉచితముగా జరుపబడుచున్నది.

సంస్కృత భాషా బోధనా తరగతులుకూడ రోజు సాయంత్రం 5-6 గం॥ వరకు నడపబడుచున్నవి. సంస్కృత భాషాబోధన కూడ ఉచితముగానే జరుపబడుచున్నది.

వారలేయ్యువ్యాపారరేటు

గుబ్బా బుచ్చయ్య గారి
వెంకటేశం కమీషన్ ఏజంట్
టెలిఫోన్ నం॥ 4941
(కల్దారు కోట్లు)
హైద్రాబాద్ 7-3-56

120 శేర్ల పల్లా ఒకంటికి

దొడ్డుబియ్యం కొ॥	48-0-0	50-0-0
సాంబర్లు కొ॥	49-0-0	52-0-0
సాంబర్లు కొ॥	52-0-0	55-0-0
సాంబర్లు పా॥	62-0-0	65-0-0
నూకలు	39-0-0	42-0-0
వరంగల్ సాంబర్లు	65-0-0	67-0-0
కందులు పెద్దవి	40-4-0	42-0-0
కందులుచిన్నవి		38-0-0
మినుములు	50-0-0	51-0-0
సెనగలు		38-0-0
వెల్లం	29-0-0	35-0-0
వెల్లబొన్నలు	35-0-0	41-8-0
పచ్చబొన్నలు	27-0-0	28-8-0
మిరపకాయలు	14-0-0	205-0-0
పసుపు	110-0-0	115-0-0
ఉల్లిగడ్డ	13-8-0	17-0-0
చింతపండు కొ॥	37-0-0	43-0-0
కసుమలు	39-8-0	40-8-0
వెల్లనువ్వులు	70-0-0	95-0-0
ఇలాతిపలుకు చి॥ (నం॥ 1 కి)		151-0-0
బోధన శక్కరి (నం॥ 1 కి)		90-0-0
ఆముదాలు	43-0-0	46-4-0
పెద్దకందిపప్పు		55-0-0
చిన్నకందిపప్పు	48-0-0	50-0-0
శనగపప్పు	45-0-0	45-4-0
పెసరపప్పు	55-0-0	57-0-0
మినుపపప్పు	73-0-0	75-0-0
లంకపిండి		49-0-0
పులుపలు	21-8-0	22-0-0
అనుములు		29-8-0
ధనియాలు	70-0-0	77-12-0



ప్రతి కుటుంబము రోజుకు ఒక అణా అదనంగా నిల్వచేయాలి....

ప్రతి భారతీయ కుటుంబము రోజుకు అత్యదనము ఒక అణా నిల్వ చేయడానికి నిశ్చయించుకుంటే మాసానికి ఈ చిన్న నిల్వల మొత్తము 13.5 కోట్ల రూపాయలు అగును. సాలుకు 162 కోట్లు రూపాయలు అవుతుంది. లక్షలాది ప్రజల చిన్న నిల్వల మొత్తములు దేశంలో దుర్భిక్షానికి మహాదాశయములతో కూడిన అభివృద్ధి ప్రణాళికలకు కూడ ఉపకరిస్తుంది. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు, నేషనల్ ప్లాన్ సర్టిఫికెట్లు రూ. 5 ల చిన్న మొత్తమునకు కూడా కొనవచ్చునని జ్ఞాపక ముంచుకొంది.

భారతీయ ప్రభుత్వపు
స్వల్ప
ఆదాయాల
విధానంలో
పెట్టుబడి పెట్టండి

12-నెం॥ నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లు
10-నెం॥ పోస్టల్ సేవింగ్స్ డిపాజిట్ సర్టిఫికేట్లు
10-నెం॥ నేషనల్ ప్లాన్ సర్టిఫికేట్లు
15-నెం॥ అన్యుయిటీ సర్టిఫికేట్లు
పోస్టు ఆఫీసు సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్లు.

ఇతర వివరములకు, ఈ దానకాలను గురించిన నిబంధనలకు—నేషనల్ సేవింగ్స్ కమిషనర్, ఏస్లూ, లేక ఏ రాష్ట్రంలోని రీజనల్ నేషనల్ సేవింగ్స్ ఆఫీసర్లకు వ్రాయండి.

రేపు సా॥ 3-30 గంటలకు బ్రహ్మాండమైన విడుదల

రు. 2,00,000 ఖర్చుతో, 1001 వినోదములతో, 1001 రోజులు కష్టించి తీసిన మహత్తర చిత్రము.

ఆద్యంతరగా శ్రీ సనాతన భారతీయ సంప్రదాయములో మూర్తీభవించిన అద్భుత పౌరాణిక గాథ.

సెలెక్టియల్ వారి

"జగద్గురు శంకరాచార్య"

తారలు:- అభిభట్టాచార్య, ఆశామాధుర్, సులోచనాఘటర్జీ, దుర్గాఖోటే, నమ్రూ తదితరులు.

దర్శకత్వం: యస్. పటేలాల్. సంగీతము: అవినాశ్ వ్యాస్.

జమ్ ఉద్ మహల్ హైద్రాబాద్. హబీబ్ నాందేడ్.

గమనిక: మార్చి 11 వ తేది శివరాత్రి సందర్భమున ఆటల సమయములు: 3-0, 6-15, 9-30 గం॥ మరియు రాత్రి 1-0 గం॥ ప్రత్యేక ఆటగలదు.

Trupix ప్రకాశ్ పిక్చర్స్ ద్వారా విడుదల.

నేడే సా॥ 6-30 గం॥ బ్రహ్మాండమైన విడుదల.

కొద్దిపొరపాటునకు జీవితమంతా పశ్చాత్తాపము చెందిన గాథ. పవిత్ర ప్రేమకొఱకు జీవితము నేబలినొసంగిన ప్రేమమూర్తి.

శరత్ చంద్రుని ప్రఖ్యాత నవలనుండి గైకొని

బిమల్ రాయ్ సమర్పించు

'దేవదాస్'

Bimal Roy PRODUCTIONS
Devdas
PRODUCED AND DIRECTED BY BIMAL ROY

తారాగణం: దిలీప్‌కుమార్, వైజయంతిమాల, మోతీలాల్, సుచిత్రసేన్, బేబీనాజ్, నజీర్, హుసేన్, ప్రతిమాదేవి, కన్హయాలాల్, మురాద్ అండ్ నిరాలా.

మార్చి 10 శనివారము మరియు 11 ఆదివారము 4 ఆటలుగలవు.

శనివారమునాడు ఆటల సమయములు:- 3-30, 6-30, 9-30, రాత్రి 1-0 గంటలకు. ఆదివారమునాడు ప్రత్యేక ఆట:- 12-30, గం॥ 3-30, 6-30, 9-30 గంటలకు.

రాయల్ హైద్రాబాద్. & లిబర్టి హైద్రాబాద్.

మరియు చిత్రలేఖ బీదరి. త్వరలో:- మెజిస్టిక్ బాల్గా.

అడ్వాన్సుబుకింగ్: ఉ॥ 11-0 నుండి 1-0 గం॥ వరకు. ఆటల సమయమున. (సినీ కార్పొరేషన్ రిలీజ్.)

Edited printed Published by N. Narotham Reddy MA at the Golkonda publications Ltd Hyderabad-DN.